

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 11-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10

నల్లగొండ,మార్చి 10, (ప్రజాజ్యోతి ప్రతినిధి): రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తిరుమల ప్రణయ్ పరువు హత్య కేసు లో దాదాపు ఆరేళ్ల సుధీర్ఘ విచారణ తర్వాత సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్ట్ సంచలన తీర్పును వెలువరించింది. తన కూతురు అమృత వర్షిని కులాంతర వివాహం చేసుకుందన్న అక్కసుతో తిరునగరు మారుతీ రావు దళితకులానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ ను భారీ ఎత్తున సుపారీ ఇచ్చి 2018, సెప్టెంబర్ 14న దారుణంగా హత్య చేయించాడు. ఈ కేసు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మృతుని తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అప్పటి జిల్లా ఎస్పీ ఏ.వి. రంగనాథ్, డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటిష్టమైన విచారణ చేపట్టి కీలక సాక్ష్యాలను సేకరించి 1600 పేజీలతో 2019 జూన్ 12న కోర్టుకు చార్జి షీట్ సమర్పించారు. ఏడేళ్ల కాలంలో దాదాపు 78 మంది ని విచారించిన కోర్టు తుది తీర్పును రిజర్వ్ చేసింది. కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే 2020 మార్చి లో ఏ 1 ముద్దాయిగా ఉన్న మారుతీరావు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం నాటి తీర్పు వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.ఈ హత్య కేసులో ఎ 2గా వున్న బీహార్ కు చెందిన సుపారి కిల్లర్ సుభాష్ శర్మకు మరణ శిక్ష,మిగతా ఆరుగురు ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ 8 యం.ఏ నిజాం లకు జీవిత ఖైదు విధించడం జరిగింద న్నారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, డిఎస్పీ పి.శ్రీనివాస్, ఎసై బి.సుధీర్ కుమార్, ప్రస్తుత ప్రస్తుత డిఎస్పి కే. రాజశేఖర్ రాజు,పి ఎన్ డి ప్రసాద్, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, సి డి ఓ వీరస్వామి, ఏ.యస్.ఐ మధుసూధన్, లైజన్ అధికారులు,పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు ఉన్నారు.



## ప్రణయ్ పరువు హత్య కేసులో

# కోర్టు సంచలన తీర్పు



### సూపారి కిల్లర్ సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగిలిన వారికి జీవిత ఖైదు

### దాదాపు ఆరేళ్ల విచారణ తర్వాత తీర్పు వెలువరించిన జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కోర్టు









# గంజాయిపై ఉక్కు పాదం

4 లో..

గంజాయి సీజ్ చేసిన మునగాల పోలీసులు

-3,05,000 విలువ గల

30 కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం.

-గంజాయి మాదకద్రవ్యాల

సరఫరాపై అనుక్షణం నిఘ.

-మునగల సీఐ, ఎస్ఐ, సిబ్బందిని

అభినందించిన ఎస్పీ.




## వేసవిలో నల్గొండ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు ఇబ్బందులు కలగకుండా


# ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం

సాగులో ఉన్న పంటల పై జిల్లా కలెక్టర్లు


ఎస్పీలు, ఇరిగేషన్, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

3 లో..



# వైభవంగా రామాలయ పునర్నిర్మాణ వార్షికోత్సవం



**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**
కోదాడ, పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామాలయంలో సీతారామ లక్ష్మణ హనుమ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ బోలా శంకరుడు తదితర విగ్రహాల ప్రతిష్ట జరిగి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సోమవారం దేవాలయంలో పునర్నిర్మాణం వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుండే ఆలయంలోని పలు దేవతా విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు అర్చక స్వాములు నిర్వహించారు ఆలయ ఆవరణలో వివిధ హెూమాలు పలు దేవతా కళ్యాణాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు హెూమాలు కళ్యాణాలకు పలువురు దంపతులు పీటలపై కూర్చొని కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ లు ప్రారంభించారు 5000 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగు బండి రంగనాథ్ పైడిమర్రి నారాయణరావు పందిరి సత్యనారాయణ గరిడేపల్లి లక్ష్మణరావు , యాదా సుధాకర్,గుడుగుంట్ల సాయి, బెలిదే భరత్, వేంపటి ప్రసాద్, కల్యాణి, పోతుగంటి మాధవి భక్తులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు:తోగటి యాదాద్రి




**అనంతగిరి మార్చి 10( ప్రజా జ్యోతి)**
మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని ఉత్తమ్ పద్మావతి వ్యవస్థాపక అధ్యక్షుడు తోగటి యాదాద్రి అన్నారు.మండల పరిధిలోని ముస్లిం సోదరులకు ఆదివారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్టత ఉందని అన్ని మతాల సమ్మేళనము సర్వ మతాలను సమానంగా చూసేది ఒక భారతదేశంలోనే అన్నారు.రంజాన్ పండుగకు ప్రధాన కారణం ముస్లింల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించిందన్నారు.ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు,కఠిన ఉపవాస దీక్షలు,దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందని అన్నారు. ఇవి చాలా పవిత్రమైన రోజులని ఈ మాసంలో ముస్లింలు పవిత్రంగా నిష్టగా ఓపికతో ఉండి ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ నిష్టతో ఉండడం వలన తమ ఆరోగ్యానికి కాపాడుకోవడమే కాకుండా తమ చుట్టూ పక్కల వారి ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవతారన్నారు.రంజాన్ మాసంలో ప్రతి ఒక్క మండల పరిధిలో ముస్లింలందరికీ ఇఫ్తార్ విందును అందించడం ద్వారా అది మత సా సామరస్యానికి ప్రతీకగా సమాజానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగ కొండయ్య,గుర్రం వెంకటరెడ్డి,బాబు నాయక్,మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి,నాగుల్ మీరా,ముత్తినేని కోటేశ్వరరావు,ఖాజాబీ,ఆయా గ్రామాల ముస్లిం సోదరులు,నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## ఎం.ఎస్.పి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ




**మునగాల మార్చి 10 (ప్రజా జ్యోతి):**
మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్%ు%ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన డప్పుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీం అక్తర్ గారు రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదికలో ఉన్న లోపాలను సరిచేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు మునగాల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.ఎస్. పి. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి,కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ లుమాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు లికల్పించాలని మరియు ఎస్సీలను ఏ బి సి కాకుండా ఏబిసిడి లు గా 4 గ్రూపులుగా సామాజిక వెనుక బాట తన%శీ% ఆధారంగా వర్గీకరించాలనితెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్లో ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే లకు మంత్రి పదవులు కల్పించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మునగాల మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ,రేపాల గ్రామ శాఖఅధ్యక్షులు మేరీగ వెంకటేశ్వర్లు మాదిగ,మాజీగ్రామశాఖ అధ్యక్షులు మేరీగ ముత్తయ్య, గంట బాబు, జగదీష్,గణేష్, సాయికుమార్, శివ, కృష్ణ,సోమ పంగు ఉపేందర్, గద్దల వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మండల కార్యదర్శిగా ఎర్రబోతు పద్మ

**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి)**



రైతు సంఘం మండల కార్యదర్శిగా ఎర్రబోతు పద్మని మండల మహాసభలు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తనపై నమ్మకంతో మిర్యాలగూడ మండల బాధ్యతలు ఇచ్చినందుకు రైతుల పక్షాన నిలబడి రైతులుఎదుర్కొట్టినటువంటి సమస్యలను ఎప్పటిక ప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సమస్య లు పరిష్కారం అయ్యేందు కు తన వంతుగా కృషి చేస్తామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చినటువంటి హామీలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని లేనిపక్షంలో రైతులను కలుపుకొని ప్రజా పోరాటం చేస్తామన్నారు.తన ఎన్నికకు సహకరించిన రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం ఉపాధ్యక్షుల%ౌ

## ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురిని నియమించడం బీసీల విజయం...!

### - బిసి నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, మార్చి 10 (ప్రజాజ్యోతి):**



ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురు బిసి లను కాంగ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి,సిపిఐ పార్టీ నుంచి నెల్లికంటి సత్యం, బిఆర్ఎస్ పార్టీ నుంచి దాసోజ్ శ్రవణ్ లను నియమించడం బీసీల విజయమని,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ నిర్ణయం పై హర్షం ప్రకటిస్తు సోమవా రం ఆయా పార్టీలకు ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఇది బీసీల విజయంగా లింగంగౌడ్ అభివర్ణించారు. బీసీలల్లో వచ్చిన చైతన్య%శీ%, ఐక్యత వల్లనే అన్ని పార్టీలు బీసీలకు సముచిత గౌరవం ఇచ్చా యని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకు లు గోదా రవీందర్ పాల్గొ న్నారు.

## అస్తవ్యస్త డ్రైనేజీతో అగచాట్లు: సీపీఎం



**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణంలోని రాజీవ్ నగర్ లో నిర్వహణ సక్రమంగా లేని డ్రైనేజీ వ్యవస్థతో స్థానికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కోదాడలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ నగర్ పరిస్థితిని ఆయన పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సౌకర్యం సరిగా లేదని, నివాస గృహాల మధ్యనే చెత్త కుప్పలు కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు అనిశ్చితిగా మారిందని రాములు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, వీ నారాయణ, దాసరి శ్రీను, నక్క గోపి, నరదాసు శ్రీనివాస్, నన్నూరి లక్ష్మీనరసమ్మ, కోటమ్మ, జయమ్మ, బాబ్జీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలి

**ఎండిన పంట పొలాలకు ఎకరానికి 30,000 వెయ్యిల రూ రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్....**

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు...**

**మునగాల (మార్చి 10) (ప్రజా జ్యోతి):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ తలపెట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా నేలమర్రి, ఈదులవాగు తండా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు.

అనంతరం మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులను ఆదుకోవాలి అయన కొరారు .ఎండిన పంట పొలాలకు 30,00 0రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా పేదవారికి ఒరిగిందేం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎండిన పంట పొలాలను



పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు,కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, జగన్నాధపురం మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకన్న, సిపిఎం పార్టీ నాయకులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, సురభి వెంకటనారాయణ, గోపయ్య, కృష్ణ రెడ్డి, బ్రహ్మం, డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నల్గొండ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సాగులో ఉన్న పంటల పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇరిగేషన్, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**నల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
వేసవిలో నల్గొండ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో కలిసి ప్రస్తుతం సాగులో ఉన్న పంటల పై హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇరిగేషన్, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని రబీ పంటల పరిస్థితి ని జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఈ సంవత్సరం ప్రాజెక్టుల కింద కాలువల ద్వారా సాగునీరు అందిస్తున్న ప్రాంతంలో పంటలకు ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే ఎలాంటి విద్యుత్తు సమస్య లేదని, హై వోల్టేజ్, విద్యుత్తు అంతరాయం వంటి సమస్యలు లేవని తెలిపారు. అయితే బోర్ల ద్వారా వ్యవసాయం చేస్తున్న ప్రాంతాలలో కొంత ఇబ్బంది ఉందని, ఆ ఇబ్బందిని అధిగమించేందుకు ఎప్పటికప్పుడు నీటిపారుదల, విద్యుత్, వ్యవసాయ అధికారులతో సమీక్షిస్తున్నామని తెలిపారు. సాగునీటి నిర్వహణ, సాగులో ఉన్న పంటలు, విద్యుత్తు అంశాలపై మీడియాలో వచ్చే కథనాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న 5,6 రోజుల్లో నకిరేకల్, మునుగోడు లోని కొంత భాగంలో భూగర్భ జలాల పై ఆధారపడ్డ చోట మాత్రమే సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గత శనివారం జిల్లాలోని నీటిపారుదల పరిస్థితులు, విద్యుత్తు, తాగునీటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించడం జరిగిందని, దీంతోపాటు, ఎప్పటికప్పుడు ఈ మూడు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ



జిల్లాలో పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సాగు నీటితో పాటు, విద్యుత్ వల్ల ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పొట్ట దశలో ఉన్న వరి పొలాలకు క్రమం తప్పకుండా నీరు ఇవ్వాలని చెప్పారు. రానున్న 15 రోజులు చాలా ముఖ్యమని, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేయాలన్నారు. కాలువల ద్వారా కాకుండా బోర్ల ద్వారా వ్యవసాయం చేసే ప్రాంతాలలో బోర్లు ఎండిపోకుండా చూడాలన్నారు. ఇరిగేటెడ్ ఏరియాలో పైనున్న రైతులు ఎక్కువ నీరు వాడకుండా పోలీసుల సహకారంతో కాలువల కింది అన్ని పొలాలకు సాగుమీద చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని, దీనివల్ల సాగు నీరు, విద్యుత్తు వినియోగాయం తక్కువగా అవసరం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తదితరులు హైదరాబాద్ నుండి హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మఠంపల్లికి చేరిన 10వ తరగతి పరీక్ష పత్రాలు

**మఠంపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి**
మఠంపల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో 10వ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రములు స్పెల్ వన్స్ సెట్ నెంబర్ టు పోలీస్ స్టేషన్ లో భద్రపరచడం జరిగినది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లు పానుగోతు చత్రునాయక్



ఎంఈఓ గరిడేపల్లి మరియు చీఫ్ సూపర్డెంట్ పెనుగొండ శ్రీనివాస్, బి.రాములు, ఎన్.రవికుమార్,డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్ ఎస్.కే పాతిమా,వేముల శ్రీను, రామకృష్ణ,ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

## అసమానతలపై ఎక్కుపెట్టిన అస్త్రం సావిత్రీ బాయి



**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**
ఆనాటి పురుషాధిక్య సమాజంలో అసమానతలపై ఎక్కుపెట్టిన అస్త్రం సావిత్రీ బాయి పూలే అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. సోమవారం సావిత్రి బాయి వర్ధంతిని పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కట్టుబాట్లు, నిర్బంధాలను ఎదుర్కొని ఆనాటి మహిళలకు చదువు నేర్పించిన దేశ ప్రథమ ఉపాధ్యాయిని సావిత్రి అని ఆయన శ్లాఘించారు. ఆమె బాటలో నడిచి మహిళలకు సమున్నత గౌరవం అందించాలని నయీమ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మేదర లలిత, మామిడి రామారావు, ఆలవాల వెంకట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, చలిగంటి వెంకట్, బచ్చలకూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మారుతి ప్రతీక్ రెడ్డి**

# జన్మదిన వేడుకలు

**ప్రతి విద్యార్థిని సొంత పిల్లల చూసుకుంటున్న ఆకాష్ విద్యా సంస్థ**



**నల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
నల్గొండ జిల్లా ఆకాష్ విద్యాలయంలో చదువుతున్న సీనియర్ జర్నలిస్ట్, ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక సీఈవో మారుతి బిక్షం రెడ్డి కుమారుడు మారుతి ప్రతీక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆకాష్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బాలాజీ నాయక్, ప్రిన్సిపల్ ఆంటోనీ లోపేజ్, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి, విద్యార్థిని తన సొంత పిల్లల చూసుకుంటూ విద్యార్థులను అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ మంచి విద్యని అందిస్తున్న ఆకాష్ విద్య సంస్థ యజమాన్యం, అనంతరం జన్మదిన వేడుకల్లో భాగంగా మారుతి ప్రతీక్ రెడ్డి తో కేక్ కట్ చేయించి పలువురు విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతీక్ రెడ్డి విద్యార్థులందరికీ స్వీట్ పంపిణీ చేశారు.



# గంజాయి పై ఉక్కు పాదం

- గంజాయి సీజ్ చేసిన మునగాల పోలీసులు
- 3,05,000 విలువ గల 30 కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం
- గంజాయి మాదకద్రవ్యాల సరఫరాపై అనుక్షణం నిఘ
- మునగల సీఐ, ఎస్ఐ, సిబ్బందిని అభినందించిన ఎస్పీ



**మునగాల మార్చి 10 ప్రజా జ్యోతి):** ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 35 సంవత్సరముల వయస్సు గల సను ఖిలా ఏ శ్రీను అనే వ్యక్తి వాళ్ళ ఏరియాలో పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ దగ్గర గంజాయిని తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి, కావాల్సిన వారికి కిలో ఒక్కంటికి ఎక్కువ రేటుకు అమ్ముతూ వ్యాపారం చేసేవాడు. ఈ మధ్య కాలములో మా ఏరియాలో గంజాయిని కిలో ఒక్కంటికి 1500 రూపాయల చొప్పున కొని, దూల్ పేట ఏరియా, హైద్రాబాదు లో అమ్ముకుంటే కిలో ఒక్కంటికి 10,000/- చొప్పున వస్తాయని తెలిసి, హైద్రాబాదు కు గంజాయిని తీసుకవెళ్ళి హైద్రాబాద్ లో అమ్ముకోవాలని నిశ్చయించుకుని, తేదీ 09.03.2025 రోజున పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ, అను వ్యక్తి దగ్గర 30 కిలోల గంజాయిని కిలో ఒక్కంటికి 1500/- రూపాయల చొప్పున కొనగా, పూర్ణ మొత్తం 15 ప్యాకెట్లు గా ప్యాక్ చేసి ఇవ్వగా, సదరు సను ఖిల ఏ శ్రీను వాటిని ఒక సూపర్ బస్తాలో పెట్టుకొని, ఒక లారీ ఎక్కి హైద్రాబాదు పోవడానికి ఇక్కడి వరకు వచ్చి, లారీ డ్రైవరు సైడ్ కు వెళ్తానంటే, ఈ రోజు అనగా తేదీ 10.03.2025 ఉదయం అందాజ 8.30 గంటల సమయములో, సదరు సను ఖిల ఏ శ్రీను గంజాయి బస్తా తో యుక్తముగా లారీ దిగి, గంజాయి గల సూపర్ బస్తా ను చెట్లలో పెట్టి, హైద్రాబాదు పోవడానికి రోడ్డు ప్రక్కన నిలబడి వాహనాలు ఆపుతుండగా బ్లూ కోల్ట్ పోలీస్ వారు సదరు వ్యక్తిని అనుమానించి అందాజ ఉదయం 9 గంటల సమయమున పట్టుకున్నారు. ఇట్టి కేసులో పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. సను ఖిలా ఏ శ్రీను పై గతములో ఎలాంటి కేసులు లేవు. గంజాయి విలువ 3,00,000/- మరియు సెల్ ఫోన్ విలువ 5,000/- మొత్తం విలువ 3,05,000/- రూపాయలు ఉంటుందని అంచనా వేయడం జరిగింది సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ నరసింహా తెలిపారు. సదరు నేరస్థున్ని పట్టుబడి చేసిన మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ శివ కోటేశ్వర్ రావు, ఎల్లారెడ్డి సతీష్ మరియు రాంబాబు, పర్యవేక్షణ చేసిన సిఐ రామకృష్ణారెడ్డిని ఎస్పీ అభినందించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగే అవినీతిపై విచారణ చేయాలి

**మాజీ వార్డ్ మెంబర్ రమావత్ సక్క**



**మఠంపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం గుర్రంపోడు ప్రభుత్వ గిరిజన పాఠశాలలో జరిగిన అవకతవకలపై సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ వార్డ్ మెంబర్ రమావత్ సక్క నాయక్.వివరాల్లోకి వెళితే గిరిజన ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం ను పట్టించుకోని హెచ్డబ్ల్యుఓ గత నవంబర్ నెల నుండి మార్చి 3 వరకు విధులకు హాజరు కాలేదని, హాజరు కాని ఏఎన్ఎం కు నాలుగు నెలల బిల్లు పేమెంట్ చేశారని తెలిపారు.పిల్లలకు రాత్రివేళ ఆరోగ్య సమస్యలు వస్తే టాబ్లెట్స్ ఇచ్చే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.విధులకు హాజరుకాని ఏఎన్ఎం కు జీతం ఎలా ఇస్తారని దీనిపై విచారణ జరిపి అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గురుకుల ఆశ్రమ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కోటర్ సీసాలు త్రాగుడు కు, సిగరెట్స్ తాగుటకు అలవాటు పడ్డారని, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లకు మరియు హాస్టల్ వార్డెన్ రవికుమార్ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం పట్టించుకోవడంలేదని, డబ్ల్యూహెచ్వో రవికుమార్ నైట్ డ్యూటీ విధులకు హాజరు కావడం లేదని,విద్యార్థులను పట్టించుకునే నాధుడే లేడని వారి భవిష్యత్తు అంధకారమేనని ఆవేదన వ్యక్తపరిచారు.కాబట్టి వీరి స్థానంలో వేరే అధికారులు నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని,మత్తు పానీయాల నుండి విద్యార్థులను విముక్తి చేయాలని కోరారు.బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాత్రి స్టడీ అవర్ నిర్వహించుటకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడ కు చెందిన లేడీ ట్యూటర్ నీ నియమించారు.ట్యూటర్ నియామకం నోటిఫికేషన్ లేకుండా,డిటిడిఓ సూర్యాపేట, హెచ్ఎం,డబ్ల్యూహెచ్వో , కుమ్మక్కై స్థానికులకు తెలవకుండా నియమించారని తెలిపారు.వారిని వివరణ అడగగా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ వారి బంధువులను హెచ్ఎం వెంకటేశ్వర్లు ట్యూటర్ గా నియమించారు.ఏమైనా నోటిఫికేషన్ వేశారా లేకపోతే పై అధికారులు ఆర్డర్ ఎవరికైనా ఇచ్చారా అని వివరణ అడగగా అలాంటిది లేదని సమాధానం అలాంటప్పుడు బయట వ్యక్తిని ఎలా నియమిస్తారని స్థానికులు నిలదీశారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు కంప్యూటర్ టీచర్ అని చెప్పి ట్యూటర్ గా నియమించారని ఆవేదన వ్యక్తపరిచారు.స్థానికంగా చదువుకున్న యువతీ యువకులు ఉన్నారని వారిని ట్యూటర్ గా తీసుకోవాలని సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అలాగే బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు 243 మంది ఉన్నట్టుగా చూపిస్తూ సోబిల్ పైసలు నొక్కేస్తున్నారని, స్థానికంగా విద్యార్థులు 68 మంది ఉండగా రిజిస్టర్లో 243 మంది విద్యార్థులను చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఇచ్చే అధికారులపై కలెక్టర్ విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బద్దు నాయక్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ, రైతు భరోసా కాంగ్ తిన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూర్ మార్చి 10 (ప్రజా జ్యోతి ):** పెండింగ్ లో ఉన్న రైతు రుణమాఫీ, రైతు భరోసా రైతు ఖాతాలలో జమ చేయాలి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంట్లో చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు నల్ల చట్టాలను విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ మార్కెట్లను ప్రైవేటుకరణను ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నూతన అధ్యక్షునిగా కొత్తపల్లి నరసింహ, మండల కార్యదర్శిగా ఈరటి వెంకటయ్య, మరో ఐదుగురుతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల యాదయ్య, నరసింహ, రాములమ్మ, యాదయ్య, నరసింహ, నారపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పండించే పంటల పై అవగాహన కార్యక్రమం



**మునగాల మార్చి 10 (ప్రజా జ్యోతి):** మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా వేసవిలో పండించే అన్ని పంటలలో యాజమాన్య పద్ధతులు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. ఆసక్తి గల రైతులు హాజరుకావాలని కోరారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండు నాయక్**



**మఠంపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే చేసి సర్వే బృందం దృష్టికి వచ్చిన సమస్యలను తహసిల్దార్ లావూరి మంగ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాలు సాకుగా చూపి సగం మంది రైతులకు మాఫీ కాని పరిస్థితి రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని 12000 కుదించి నేటి నేటికీ రెండు ఎకరాల వరకు కూడా పూర్తిగా ఇవ్వలేక పోయిందన్నారు గ్రామాల్లో నేటికీ రేషన్ కార్డులు ఇళ్లస్థలాలు ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మి నేటికి కింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు.ఉచిత బస్సు సౌకర్యం మీనా ఇస్తే మిగతా సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం లేదు అని పై సమస్యలు పరిష్కారం కొరకు సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందని దీనికి అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల పల్ల వెంకటరెడ్డి,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,మండల కమిటీ సభ్యులు పోడిచెట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల కనీస సౌకర్యాలు కల్పించాలి

**మఠంపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి**



మఠంపల్లి మండలంలో ఉన్న గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టువంటి జాతీయ ఉపాధి హామీ పథకంలో నిరుపేదలైన ఉపాధి కూలీలుగా పని చేస్తూ వారికి కనీస మౌలిక సదుపాయాలు, కూలీ వేతనం కల్పించాలని మరియు తూనికలతో సంబంధం లేకుండా దినసరి కూలి ఇవ్వాలని అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రభుత్వమే పంపిణీ చేయాలని పని ప్రదేశాలలో టెంట్ గాని, నీటి వసతులను వసతులన కల్పించాలని అదేవిధంగా తను ప్రమాదానికి గురైన ప్రతి ఒక్క నిరుపేద ఉపాధి హామీ కూలి కు ఐదు లక్షల బీమా పథకాన్ని కల్పించాలి పని ప్రదేశాలలో ఆశ వర్కర్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ను కల్పించాలి ఉపాధి హామీ పథకానికి అర్హులైన వారు నిరుపేదలందరికీ పని కల్పించాలని,వారి మౌలిక సదుపాయాలు కల్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం ద్వారా ఉపాధి కల్పించాలని నందిపాటి సోమయ్య బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు స్థానిక ఎంపీడీవో జగదీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరాల నాగరాజు కస్తాల వీరస్వామి తదితరులు ఉన్నారు.

# విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠినల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకుఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు, అడవిదేవులపల్లి, షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ,ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద, ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.







# మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- డి.ఎస్.పి.కె. రాజశేఖర్ రాజు**

**- ఎథి రియల్ ఎంపైర్ సంస్థ నిర్వాహకుడి అరెస్ట్,**

**- కారు, ఐఫోన్, 8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు, 11టి.విలుస్వాధీనం**

**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):** ఈజీగా లక్షలు సంపాదించే అవకాశం... కొంత నగదు కట్టి మీరు చేరితే... మీ నగదుకు సరిపడా వస్తువులు ఇస్తాం.... మీరు మరికొందరిని చేర్పితే... వారు ఇంకొందరిని చేర్పితే చాలు... మీకు డబ్బే డబ్బు అంటూ ఆశ పెడుతూ... మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలాకు పాల్పడుతూ... నాసిరకం వస్తువులను ఎక్కువ ధరకు అంటగడుతూ లక్షలు దండుకుంటున్న కేటుగాడిని వలపన్ని పట్టుకున్నారు మిర్యాలగూడ పోలీసులు. సోమవారం మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన మోటపోతుల వెంకటేష్ వరంగల్ లో సుమారు 8 నెలల క్రితం ఏథి రియల్ ఎంపైర్ ఎల్.ఎల్.పి అనే సంస్థను స్థాపించి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలకు తెరలేపాడు . నాసిరకమైన మ్యాగ్నెటిక్ థెరపీ పరుపులు, దిండ్లు, వాటర్ ప్యాడ్లు, బ్రాస్ లెట్లు, వాషింగ్ మిషన్లు, ఎలక్ట్రికల్ స్కూటీలు తక్కువ ధరకు కొనుగోలు చేసి, మాయమాటలతో అధిక ధరలకు ప్రజలకు అంటగడుతున్నాడు. వీటిని విపరీతంగా మార్కెటింగ్ చేసేందుకు అమాయక ప్రజలకు అధిక కమిషన్ ఆశ చూపుతూ 9945 రూపాయలు, 16,500 రూపాయలు కట్టి స్కీం లో జాయిన్ అయ్యేవిధంగా 2 పథకాలను అమలు చేస్తూన్నాడు. పథకాల్లో చేరిన వారు మరికొందరిని కుడి ఎడమలుగా చైన్ సిస్టం లో చేర్పిస్తూ పోతే సభ్యులు పెరిగే కొలది 1200, మరో స్కీములు 2400 చొప్పున వారికి చెల్లిస్తామంటూ నమ్మబలు కుతూ



ఇప్పటికే పలు జిల్లా లలో దాదాపు 600 మంది ని సభ్యులుగా చేర్చుకు న్నట్లు తెలిపారు. వారికి నాసిరకమైన వస్తువులు అంట కడుతుండటంతో దండుకుంటున్నారని తెలిపారు. ఈ మోసాలపై మిర్యాలగూడకు చెందిన బొంగరాల సంజీవ్ ఈ నెల 4న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు మోసాన్ని ఛేదించారు. కీలక సూత్రధారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద ఒక కారు, ఐఫోన్, 8 స్కూటర్లు,7 వాషింగ్ మిషన్లు,11 టీవీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు విచారణలో ఉన్నందు న ఇంకా ఎవరైనా బాధితు లు ఉంటే ఫిర్యాదు చేయా లని కోరారు. కేసును చాకచక్యంగా ఛేదించిన ఇంచార్జ్ సి ఐ పి. నాగార్జు న, ఎస్సై లు ఏ. సైదిరెడ్డి, బి శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరబాబులను అభినందిం చారు. **మల్టీ లెవెల్ మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు :-** ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని, ప్రలోభాలు పెట్టి మల్టీ లెవెల్ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సకాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు.

# శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు



**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**కోదాడ,జై శ్రీమన్నారాయణ,మన తెలంగాణా రాష్ట్రంలోనిసూర్యాపేట జిల్లా,కోదాడుమండలమునకు సమీపములో బండపాలెము గ్రామము నందు వేంచేసి యున్న శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో ఈనెల అనగా మార్చి 11వతేదీ నుండి16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభము కానున్నవి. ముఖ్యమైనకార్యక్రమాలు. 11/3/2025న్వక్సేన ఆరాధన,ధ్వజారోహణము మొదలగునవి. 12న ఉదయం10గంటలకు సంతానార్ధము ఇచ్చే"గరుడ ప్రసాదము"కార్యక్రమమునుభక్తులుపరచుకోగలరు. ది. 14/3/2025 శుక్రవారము నాడు రాత్రి 8గంటలకు"ఎదుర్కోళ్ళు",9గంటలకు శ్రీవారి వార్షిక""కల్యాణోత్సవం "గలదు. 15/3/2025న సాయంకాలం 7గంటలకు గరుడ సేవ ఉండును. 16/3/2025న మధ్యాహ్నం మహా పూర్ణాహుతి,చక్రతీర్థం,సాయంకాలం ధ్వజావరోహణం,శ్రీ పుష్పయాగం,సప్తావరణం,పవళింపు సేవతో ఉత్సవ పరిసమాప్తి మున్నగు కార్యక్రమాలు జరుగును. భక్తమహాశయులెల్లరు. పెరుమాండ్లను సేవించి తరించగలరనీ. అర్చకులు,ముడుంబై రామలక్ష్మణ ఆచార్యులు తెలుపారు. పూర్తి వివరాలకు ఈ నెంబర్ 9848582299 ను సంప్రదించగలరు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**చింతలపాలెం మార్చి 10 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే సాధ్యమని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు, మేడిశెట్టి నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, అమర వెంకటేశ్వర్లు, తోట అంజయ్య, శంకరాచారి, ప్రభాకర్ రెడ్డి, బండి నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ జానీ, సూరంశెట్టి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, దేశినేని అప్పారావు, పి శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో టి ఎస్ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశ బోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ సంబంధించిన ప్యాడ్లు పెన్నులు మరియు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మేకల వీరబాబు,కాసాని గోపినాథ్ ,కాసాని వెంకటేష్ ,మేకల వీరేశం మరియు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు



పందిటి నవీన్ కుమార్, విద్యార్థి నాయకులు కాసాని వెంకటేష్, మేకల వీరేశం, పుట్టపాక ఉదయ్ యాదవ్ , కొత్తపల్లి అజయ్ , సందీప్ , వాసు పాల్గొన్నారు...

# మొహమ్మద్ ఆధ్వర్యంలో 105 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణి



**భువనగిరి,రూరల్ మార్చ్ 10(ప్రజాజ్యోతి):**పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా భువనగిరి మండలం లోని తాజ్పూర్ గ్రామం లో నివసిస్తున్న ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా యువ నాయకులు ఇల్యాస్, మొహమ్మద్ ఉచితంగా తన సొంత నిధులతో 105,రేషన్ కిట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం లో అందరు ఉపవాస దీక్షలో ఉంటారని దృష్టిలో ఉంచుకొని,నిరు పేద మైనారిటీ లను దృష్టిలో ఉంచుకొని నెల రోజులకు సరిపడే,నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. అలాగే రేషన్ సరుకులు అందుకున్న గ్రామస్తులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా,నిరు పేదలను గుర్తించి రేషన్ కిట్లు అందజేసిన ఇల్యాస్ మొహ మ్మద్ మరియు వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఇమ్రాన్,ప్రముఖ న్యాయవాది నేహాల్ మసీద్ సదర్ అహ్మద్,కాకునూరి మహేందర్ జుబెర్,తాజ్ పూర్ గ్రామస్తులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రూ. లక్ష రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి , అందుకు తీవ్ర కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

**చండూరులో పద్మశాలీయుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళం ప్రకటించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు మార్చి 10( ప్రజా జ్యోతి ):**చండూరులో సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు



పున్న ధర్మేందర్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను, రావిరాల రాజు, అశోక్, బిక్షం, మణికుమార్ రవి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠినల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా స్థాయితో పాటు, మండల, గ్రామస్థాయి వరకు ఇదే ఒరవడిని పాటించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను సమర్పించారు. సుమారు 100 ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులు సమర్పించగా, అందులో ఎప్పటిలాగే వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి, ఆ తర్వాత భూములకు సంబంధించిన ఫిర్యాదులు ,ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులను సరైన విధంగా పరిష్కరించాలని, ఫిర్యాదుదారులకు ఫిర్యాదు పరిష్కారం పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఒకవేళ పరిష్కారం కానట్లయితే ఎందుకు కావటం లేదో తెలియజేయాలి అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య పథకాలను ఆయా శాఖల అధికారులు మీడియా ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**సాగుచేసిన భూములన్నిటికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలి వ్యవసాయరంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**

**కోదాడ టౌన్ ,మార్చి 10 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం రైతాంగ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులందరి రుణాలు మాఫీ చేయాలన్నారు. సాగు చేసిన భూములు అన్నిటికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ఖరీఫ్ లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు కూడా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని కొలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోస నిధులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. వరి పంటలు కోతదశకు వస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు.



ఈ కార్యక్రమంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దప్పుల ప్రదర్శన



**కోదాడ టౌన్, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీం అక్తర్ **రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదికలో ఉన్న లో పాలను సరిచేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ** ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు 10/03/2025 నాడు ఎంఆర్ పిఎస్, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రం హుజూర్ నగర్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా నుండి రంగా థియేటర్ వరకు **దప్పుల నిరసన ప్రదర్శన** నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపూరి రాజు మాదిగఎం ఆర్ పి ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగలు మాట్లాడుతూ **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మరియు ఎస్సీలను ఏ బి సి లు లికాకుండా** ఏ బి సి డి లు గా 4 గ్రూపులుగా సామాజిక వెనుక బాట తన%శీ% ఆధారంగా వర్గీకరించాలని అలాగే ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎంఎల్ఏ లకు మంత్రి పదవులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ గార్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు.దప్పుల ప్రదర్శన కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన మాదిగ పెద్దలు కాంపాటి పుల్లయ్య. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు , పిడమర్తి వెంకట్రావు మృప్ ఎం ఆర్ పి ఎస్ కోదాడ మండల అధ్యక్షులు,ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బచ్చలకురి వెంకన్న,ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ, ఎం ఆర్ పి ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, ఎం ఎస్ పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎం ఆర్ పి ఎస్ మునగాల మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ కుమార్, ఎం ఆర్ పి ఎస్ తెల్లబల్లి గ్రామశాఖ అధ్యక్షులు చేకూరి కృష్ణ, ఎం ఆర్ పి ఎస్ తెల్లబల్లి ఉపాధ్యక్షులు నేమ్మది స్వామి, ప్రధానకార్యదర్శి , నెమ్మది కాంతారావు, సహాయ కార్యదర్శి చేకూరి ఆనందరావు, ఎం.ఆర్.పి.ఎస్ కోదాడ మండల నాయకులు చింతిరాల సురేంద్ర బాబు, కార్యదర్శి నెమ్మది సురేష్ చంటి తదితర ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి నాయకులు పాల్గొన్నారు.

# ఎండిన వరి పంటను ప్రభుత్వం ఆదుకోవాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



**చండూర్ మార్చి 10 (ప్రజా జ్యోతి):** ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30000 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నేర్మట రెవిన్యూ గ్రామ పరిధిలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరి పంట పొలాలను పరిశీలన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ నాంపల్లి చండూరు మండలాలలో మర్రిగూడెం రిజర్వాయర్ పూర్తి చేయక కరువు ప్రాంతంగా ఈ ప్రాంతంలో ఉన్న రైతులు నీరు లేక రబీ సీజన్లో ఈ పంటలేసిన నిలువునా ఎండిపోతున్నాయి అలాగే కౌలు దారి ఈరగట్ల యాదయ్య కౌలు కి 15 ఎకరాల భూమికి లక్ష 30 వేల రూపాయలకు కౌలుకు తీసుకున్నాడని, ఇందులో రెండు ఎకరాల పొలం నాటు వేయగా పచ్చకలుపు, దున్నకానికి, పై మందులకు పెట్టుబడులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున రెండెకరాలకు 40 వేల రూపాయల పెట్టుబడి అయిందని రైతు సంఘం బృందానికి రైతులు తెలియజేశారని ఆయన అన్నారు. ఈ రకంగా నేర్మట గ్రామంలో ఈరగట్ల శ్రీకాంత్, కదారి లింగస్వామి, వజ్జ నగేష్, ఈరటి యాదయ్య, లక్ష్మయ్య, వరికుప్పల వెంకన్న, ఈరటి రాములువీరి పంట పొలాలు కూడా పూర్తిగా ఎండిపోయినావని ఆయన అన్నారు. ఇందులో ఈరగట్ల శ్రీకాంత్, ఈరగట్ల యాదయ్య పొలంతో పాటు, మిరప చేను కూడా వీరితో పాటు 20 మంది రైతుల వివరి పంట పొలాలు, మిరప తోటలు ఎండిపోయినవని ఆయన అన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి,ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతుల వారిగా నష్టపరిహారం అంచనా వేసి ఎకరానికి వరి పంట పొలాలకు 30 వేల రూపాయలు, మిర్చికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి నరసింహ, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల నరసింహ, ఈరగట్ల యాదయ్య, రాములమ్మ, బొమ్మరగోని నరసింహ, బొమ్మరగొని యాదయ్య, నారపాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కు నివాళులు



**నార్కట్ పల్లి, మార్చి 10 ( ప్రజా జ్యోతి ):** భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసేవకురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలోని సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమాన తల మీద అలుపెరుగని పోరాటం చేసి అనగారిన వర్గాలలో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునారంకితం కావాలని అన్నారు. ఒక కార్యక్రమంలో కందుకూరి అనిల్, గిరి, వేణు, పవన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లివిగ్రహప్రతిష్టమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి,మార్చి 10 ( ప్రజా జ్యోతి ):** యాదవుల అరధ్యదేవ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో యాదవ్వులస్తులు నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులువేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన వంతుగా ఆలయ అభివృద్ధి కోసం ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను పారంభించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ నూకల శంకర్ యాదవ్,యాం శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కట్పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రావణ్ మృతి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి

**హుజూర్ నగర్ మార్చి 10 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతికి లోనయ్యారు.శ్రావణ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని,ఆయన లేని లోటు పూడ్చ లేనిదని కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ శంకుస్థాపన





**చిలుకూరు మార్చి 10 (ప్రజా జ్యోతి):** మండలంలోని బేతవోలు గ్రామంలో 700 సంవత్సరాల నాడు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తడకమళ్ళ సీతారామచంద్రరావు అనువంశికులు సుభద్రాదేవి, రఘువరమ్, రజని పాల్గొన్నారు. వారితోపాటు యాదాద్రి జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు గారి కుటుంబ సభ్యులు రమేష్ బాబు, శ్రీనివాసరావు విజయలక్ష్మి, మంత్రి ప్రగడ శశిధర్, ఈవో మృత్యుంజయ శాస్త్రి దంపతులు హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరి నాధుని నాగేంద్రబాబు, లక్ష్మప్ప, పృధ్వి, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ నాయకులు అమిన్ మెమన్ ఇంట్లో ఇఫ్తార్ విందు

## హాజరైన పలువురు ప్రముఖులు

**భువనగిరి,మార్చ్ 10(ప్రజాజ్యోతి):** భువనగిరి,పట్టణంలోని స్థానిక,శృతి నగర్లో మైనారిటీ నాయకులు అమిన్ మైమన్ నివాసంలో,పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడ తన నివాసం లో ఉపవాస,దీక్షలు ఉన్నవారికి ఇఫ్తార్ విందు తో పాటు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇఫ్తార్ విందులో ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం ముస్లిం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారని తెలిపారు. అలాగే అల్లా దీవెనలు భువనగిరి ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు హనీఫ్ మెమన్,రెహమాన్ రషీద్ ఇబ్రహీం,తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలి

## కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన మధు నాయక్

**పాలక వీడు, మార్చి 10(ప్రజా జ్యోతి ):** జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ కల్మెట్ తండాలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు గిరిజన శక్తి రాష్ట్ర నాయకుడు మధు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ జనాభా ప్రకారం 500 కుటుంబాలు 13 వందల ఓటర్లున్న కల్మెట్ తండాకు మరొక అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా దర్గ వద్ద మినీ అంగన్వాడి ఏర్పాటు చేయాలని అంగన్వాడి కేంద్రాల్లో సిబ్బంది లేక ఎక్కువ చిన్న పిల్లలు గర్భిణీలు బాలింతలు ఉన్నందున మరొక అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు మధు నాయక్ తెలిపారు. వారు స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి నాయకులు శ్రీరామ్ నాయక్, సంగీయ నాయక్, సైదా నాయక్ పాల్గొన్నారు.



# ఇంటి పన్ను వసూలుకు ప్రత్యేక బృందాలు

**హాలియా,మార్చ్10(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీలో ఆస్తి పన్ను నల్ల పన్నుల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున గృహ యజమానులు అందరూ ఇంటి పన్ను నల్లా పనులు చెల్లించాలని ఆయన కోరారు. పనులు చెల్లించని గృహ యజమానుల నల్లా కనెక్షన్లు తొలగించడంతోపాటు ఆస్తి జప్తు చేయబడుతుందని పేర్కొన్నారు.




# పులె ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## బీసీ సంఘం నాయకుడు బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త,రచయిత్రి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం లోని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలమవు తుందని తలచి వారికి చదువులు చెప్పిన గొప్ప త్యాగశీలి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల సుధాకర్, విజయ లావణ్య మాధురి మనీషా శివాని శ్రీవిద్య దుర్గ శ్రీ చందన స్వాతి ఇందు విజయ వైష్ణవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 125మందికి కంటి పరీక్షలు25మంది సర్జరీకి సిద్ధం

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**నాంపల్లి, మార్చి,10(ప్రజా జ్యోతి):** ఈ నెల 9 ఆదివారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఐ క్యాంపు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ వారి శంకర ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా, సమయం సరిపోక మిగిలిపోయిన వారు సుమారు 125మందికి సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 23 మంది సర్జరీకి ఎంపిక చేయబడినారు. మిగతా వారికి గ్లాసెస్ త్వరలో అందించడం జరుగుతుందనీ వైద్యులు తెలిపారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున మండలంలోనీ 32 గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల ఆరోగ్య సేవలు అందజేస్తామనిమరొకసారి మీ ద్వారా తెలుపుచున్నాము. అదే విధంగా ఇంత పెద్ద కార్యక్రమానికి సహకరించిన నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు మరియు మహిళా నాయకులకు, వాలంటీర్లకు, కార్యకర్తలకు, పోలీస్ సిబ్బందికినాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మరియు అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు మరియు దోటి పరమేశ్,నేతల్ల కొండల్, బిరుదోజు ఉషా, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి గుణపాఠం కావాలి

**ఈ తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి గుణపాఠం కావాలి...!**

**ఈ తీర్పుతో చట్టం, న్యాయం అనేది ఉందని మరోసారి రుజువైంది..!!**

**ఈ రకమైన హత్యలకు పాల్పడటం విచారకరం...!!**

**ఈ తీర్పుతో అయినా పరువు హత్యలు ఆగిపోవాలి...!!**

**నేరం నిరూపణ లో పోలీసుల పాత్ర అభినందనీయం....!!**

**- ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి**



**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):** రెండు తెలుగు రాష్ట్రాల్లో పరువు హత్యగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్టు తీర్పు వెలువరించింది. దాదాపు ఆరు సంవత్సరాల పైగా నిరీక్షణ తర్వాత విలువడై తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ రేపింది. ఈ తీర్పులు ఏ1 ముద్దాయి మారుతీ రావు 2020లో ఆత్మహత్యకు చేసుకోగా, ఎ2,గా ఉన్న సుపారి హంతకుడు బీహార్ కు చెందిన సుభాష్ శర్మకు ఉరిశిక్ష, ఎ3 అజ్గర్ అలీ, ఏ4 అబ్దుల్ బారి, ఏ 5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 శివ, ఏ 8 నిజాం లకు యావ జీవ కరగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువడించారు. ఈ సందర్భంగా ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి , తల్లి పుష్పలత, సోదరుడు అజయ్ లు ప్రణయ్ సమాధి వద్ద నివాళు లర్పించారు. అనంతరం ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్పు తో తాము తృప్తి చెందామని,దేశంలో ఇంకా చట్టం, న్యాయం బ్రతికే ఉందని మరోసారి రుజువైందన్నారు. కులం మతం పేరుతో పరువు హత్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. సమస్య ఏదైనా చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సరిపోతుందని, ఇలా పాశవిక హత్యలకు పాల్పడటం విచారకరమన్నారు. ప్రణయ్ హత్యతో చాలా కోల్పోయామన్నారు. ప్రేమించి పెళ్లాడిన అమృతకు భర్త లేదని, అండగా ఉంటాడనుకున్న ఎదిగిన కొడుకు తమకు లేదని, తమ మనవడికి నాన్న లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రణయ్ హత్య తర్వాత ఇలాంటివి జరగకూడదని జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామన్నారు. అయినా కానీ పరువు హత్యలు ఆగలేదని, ఈ తీర్పుతో అయినా పరువుహత్యలకు పాల్పడే వారికి కనువిప్పు కలగాలని కోరారు. శిక్ష పడిన నిందితుల కుటుంబాలు కూడా బాధపడుతుంటాయి, ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మొదటి నుంచి కేసును పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారించి 1600 పేజీల ఛార్జ్ షీట్ తో పక్కా రుజువులను కోర్టుకు సమర్పించిన అప్పటి ఎస్ పి ఎ. వి.రంగనాథ్, డిఎస్పి శ్రీనివాస్ కు, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా న్యాయవాదిగా వ్యవహరించి, వాదనలు వినిపించిన దర్శనం నరసింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పుతో సంతోషంగా ఉందా అని అందరూ అడుగుతున్నారని, నాది సంతోషం కాదు బాధని అన్నారు. ఈ బాధను ఎవరు తీర్చలేరు అన్నారు. తనకు ఎవరిమీద కోపం లేదని, చంపుకోవటం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి హత్యలకు ఇకనైనా పులిస్టాప్ పడితే తన కుమారుడి ఆత్మశాంతిస్తుందన్నారు.

## తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలియజేసారు. జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు మరియు హెూం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి, మార్చి 10, (ప్రజా జ్యోతి)**గొప్ప సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు.ఈసందర్భంగా సీతయ్యాడుతూ..1848 లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళ టీచర్ గా చదువులు చెప్పారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్ని అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, నరేష్ నాయక్ ,మాన్సింగ్ నాయక్,యాకు నాయక్,గోపగాని శ్రీనివాస్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్, నాగమల్లు, మల్లేష్, సాయి కిరణ్,వెంకటేష్, గోపగాని వెంకన్న కడారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి.. బెల్లంకొండ సత్యనారాయణ**



**నడిగూడెం ,మార్చి 10, ప్రజా జ్యోతి:**మండలరేణుగోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యల పై సిపిఎం పోరుబాట సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించిన సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలకి ఎన్నికల కంటే ముందు అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సర్వేలో మండల కమిటీ సభ్యులు రేఖ తీరుపయ్య, శాఖ కార్యదర్శిసంపత్ పిచ్చయ్య, కందుల సంజీవరావు, సంపత్ గోపాల్, దామల్ల వెంకటమ్మ, సంపత్ వెంకయ్య,పుల్లయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు

# ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ టాలెంట్ టెస్ట్ లో గ్రీన్ ఉడ్ విద్యార్థుల ప్రతిభ

**- నేషనల్, స్టేట్,జోనల్ స్థాయి ర్యాంకులు పొందిన - విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మరెడ్డి**



**హుజూర్ నగర్ మార్చి 10 (ప్రజా జ్యోతి)**ఃగత నెల ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్టాలెంట్ టెస్ట్ వారు రెండు విభాగాలుగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పట్టణానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనబరిచారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో టాలెంట్ టెస్ట్ లో నేషనల్,రాష్ట్ర,జోనల్ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అవార్డు ప్రధానం చేశారు. సందర్భంగా సోమవారం పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మరెడ్డి విద్యార్థులనుఅభినందింశుభాకాంక్షలు తెలియజేశారు.అవార్డులు సాధించిన విద్యార్థులుకె. ప్రహర్ష జి.రిషిక,సనివిక ప్రజ్ఞ,అరిష్ రెడ్డి,జయ ఆదిత్య,పీ.సారిక, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, మరయ్య ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకులో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ధర్నా

**మిర్యాలగూడ, 10, ( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకులో మౌలిక వసతులు కల్పించాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ తడకమళ్ళ ఎస్బిఐ బ్యాంకు లావాదేవీల కోసం తక్కెలపాడు, తక్కెలపాడు తండా, దొండవారిగూడెం, ఆదర్శనగర్, తడకమల్ల ,కామేపల్లి ,రావులపెంట,మొల్కపట్నం ,సల్కనూరు, గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు రోజు వస్తూ ఉంటారని , వారిలో ముఖ్యంగా మహిళలకు బాత్రూం సౌకర్యం లేకపోయేసరికి తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , బ్యాంకులోఅందుబాటులోఉన్నప్పటికీ సిబ్బంది వాటిని ఉపయోగంలోకి తీసుకు రాకపోయేసరికి ఇబ్బందులుఎదురవుతున్నాయన్నారు. వాటితో పాటు రైతు భరోసా, రుణమాఫీ, నిధులు రానటువంటి రైతాంగం బ్యాంకు కు వస్తున్న రైతులతో సిబ్బంది సమాధానం చెప్పడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.సిపిఎంఆధ్వర్యం లో చేపట్టినటువంటి సిపిఎం పోరుయాత్ర సమస్యల అధ్యయనంలో భాగంగా ప్రజలు సిపిఎం నాయకత్వానికి ఈ సమస్యను తెలియజేశా రని తక్షణమే ఈ సమస్య ను పరిష్కరించాలని మేనేజర్ కి సూచించటం జరిగింది. అదేవిధంగా రకరకాల కార్పొరేషన్ల



అందిస్తున్నటు వంటి రుణాలను అందించ డం లో వాటి సలహా, సూచన ల విషయం లో సహకరిం చడంలో తీవ్రమైనటువంటి లోపం ఉందని వారు తెలియ జేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ధర్నాతో పాటుగా మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు జిల్లా నగేష్, మాజీసర్పంచ్ చనగాని సైదమ్మ ,వెంకటయ్య,సిపిఎం గ్రామ శాఖ గ్రామ కార్యదర్శి నాయకులు పంగా అశోక్ ,జిల్లోజు శ్రీను, సైదులు, గుంటి శ్రీను , లపంగి వెంకటయ్య, సోమయ్య,తదితులున్నారు.

# బచ్ పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చ్ 10, ( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లో ఉన్న బచ్ పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో 10వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఎస్పి కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహమ్మద్ నూరుద్దీన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాల గూడలో బచ్పన్ అకడమిక్ హైట్ స్కూల్ స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాల ప్రారంభించిన నాటి నుండి వ్యాపార కోణంలో కాకుం డా ఎన్నో ఆటు,పోటులను ఎదుర్కొంటూనే పిల్లలకు మంచి విద్యను అందించ డమే ఉద్దేశంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత పది సంవత్సరాలుగా మా విద్యా సంస్థ తో కలిసి ప్రయాణం చేసి మాకు సహకరించిన తల్లిదండ్రు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జిలుఅఖిల ,హిమజ ,మాధవి ,విజయ్ కుమార్ , బోధన, బోధనేతర సిబ్బందిహేమ ,రాణి ,సంధ్య, శాలిని ,ఐశ్వర్య, షరీఫ్ ,శేఖర్, రామకృష్ణ, వీరు,గౌస్,జ్యోతి ,ఆండాలు ,రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# పరువుహత్యలకు పాల్పడటం విచారకరం

**కోర్టు తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి గుణపాఠం కావాలి**

**ఈ తీర్పుతో చట్టం, న్యాయం అనేది ఉందని మరోసారి రుజువైంది**

**ఈ తీర్పుతో అయినా పరువు హత్యలు ఆగిపోవాలి**

**నేరం నిరూపణ లో పోలీసుల పాత్ర అభినందనీయం**

**ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి**

**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):** రెండు తెలుగు రాష్ట్రాల్లో పరువు హత్యగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్టు తీర్పు వెలువరించింది. దాదాపు ఆరు సంవత్సరాల పైగా నిరీక్షణ తర్వాత విలువడై తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ రేపింది. ఈ తీర్పులు ఏ1 ముద్దాయి మారుతీ రావు 2020లో ఆత్మహత్యకు చేసుకోగా, ఎ2,గా ఉన్న సుపారి హంతకుడు బీహార్ కు చెందిన సుభాష్ శర్మకు ఉరిశిక్ష, ఎ3 అజ్గర్ అలీ, ఏ4 అబ్దుల్ బారి, ఏ 5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 శివ, ఏ 8 నిజాం లకు యావ జీవ కరగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువడించారు. ఈ సందర్భంగా ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి , తల్లి పుష్పలత, సోదరుడు అజయ్ లు ప్రణయ్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్పు తో తాము తృప్తి చెందామని,దేశంలో ఇంకా చట్టం, న్యాయం బ్రతికే ఉందని మరోసారి రుజువైందన్నారు. కులం మతం పేరుతో పరువు హత్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. సమస్య ఏదైనా చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సరిపోతుందని, ఇలా పాశవిక హత్యలకు పాల్పడటం విచారకరమన్నారు. ప్రణయ్ హత్యతో చాలా కోల్పోయామన్నారు. ప్రేమించి పెళ్లాడిన అమృతకు భర్త లేదని, అండగా ఉంటాడనుకున్న ఎదిగిన కొడుకు తమకు లేదని, తమ మనవడికి నాన్న లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రణయ్ హత్య తర్వాత ఇలాంటివి జరగకూడదని జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామన్నారు. అయినా కానీ పరువు హత్యలు ఆగలేదని, ఈ తీర్పుతో అయినా పరువుహత్యలకు పాల్పడే వారికి కనువిప్పు కలగాలని కోరారు. శిక్ష పడిన నిందితుల కుటుంబాలు కూడా బాధపడుతుంటాయి, ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మొదటి నుంచి కేసును పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారించి 1600 పేజీల ఛార్జ్ షీట్ తో పక్కా రుజువులను కోర్టుకు సమర్పించిన అప్పటి ఎస్ పి ఎ. వి.రంగనాథ్, డిఎస్పి శ్రీనివాస్ కు, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా న్యాయవాదిగా వ్యవహరించి, వాదనలు వినిపించిన దర్శనం నరసింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పుతో సంతోషంగా ఉందా అని అందరూ అడుగుతున్నారని, నాది సంతోషం కాదు బాధని అన్నారు. ఈ బాధను ఎవరు తీర్చలేరు అన్నారు. తనకు ఎవరిమీద కోపం లేదని, చంపుకోవటం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి హత్యలకు ఇకనైనా పులిస్టాప్ పడితే తన కుమారుడి ఆత్మశాంతిస్తుందన్నారు.

# సహ ఉద్యోగికి ఆర్థిక సాయం

**-15 రోజుల వేతనాన్ని సాయాన్ని అందించిన అంగన్వాడి టీచర్లు**



**హుజూర్ నగర్ మార్చి 10 (ప్రజా జ్యోతి)**ఃఉద్యోగికి 15 రోజుల వేతనాన్ని సాయంగా అందించిన అంగన్వాడి టీచర్లుసోమవారం పట్టణంలోని అంగన్వాడి కేంద్రం 5 లో ఆయా గా పనిచేస్తున్న గుంటి ఉమా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది హుజూర్ నగర్ సెక్టార్ పరిధిలో ఉన్న టీచర్లు,ఆయాలు 22 మంది ఒకరోజు వేతనాన్ని 5 వ కేంద్రం టీచర్ ఆకుల రజని తమ 15 రోజుల వేతనాన్ని కలిపి మొత్తం, రూ 22000/- వేల రూపాయలను అందచేసారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు శాంతా రాజ్యం సుధారాణి సునీత కుమారి ఆకుల రజిని షహజాది బేగం సామాజిక కార్యకర్త ఆకుల రాము పాల్గొన్నారు